ప్రజాశక్తి
మంగళవారం 15 అక్టోబర్ 2024
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



48 గంటలు అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్

ప్రజాశక్తి -నెల్లూరు :రాబోయే 48 గంటలు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్ అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం ఆర్‌డిఒలు, జిల్లా అధికా రూలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ కాన్ఫరెన్స్ లో కలెక్టర్ మాట్లాడుతూ మండల ,గ్రామస్థాయి అధికారులు తప్పని సరిగా వారి హెడ్ క్వార్టర్స్ లోనే ఉండాలన్నారు.వాతావరణ శాఖ సూచనల ప్రకారం మరో రెండు రోజులు భారీవర్షాలు,గాలులు వీచే అవకాశం ఉన్నందున లోతట్టు ప్రాంతాల ప్రజల పట్ల అప్రమత్తంగా ఉండాలని,ముంపునకు గురయ్యే ప్రాంతాలు ఉంటే అక్కడి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు.గాలులకు పడిపోయే అవకాశం ఉన్న హెూర్డింగ్ లను తొలగించాలని మునిసిపల్ అధికారులను ఆదేశించారు. కావలి,కొడవలూరు మండలంలో లోతట్టు ప్రాంతాలకు చెందిన కొద్ది మందిని తరలించి పునరావాస కేంద్రాలకు తరలించి బోజన వసతి ఏర్పాటు చేశామని కావలి ఆర్ డి ఒ కలెక్టర్ కు వివరించారు.

కలెక్టర్ ఓ ఆనంద్

తుపాన్ భయం..!

బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా సోమవారం జిల్లా వ్యాపితంగా భారీ వర్షం కురిసింది. మధ్యాహ్నం నుంచి కొంత తగ్గినా నేడు,రేపు భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని విశాఖపట్నం వాతావరణకేంద్రం హెచ్చరించింది. కలెక్టర్ ఒ.ఆనంద్ అధికారులను అప్రమత్తం చేశారు. అధికారులు ఎలాంటి పరిస్థితులైనా ఎదుర్కొవడానికి ప్రజలకు అవసరమైన మంచినీరు, భోజనం, వంట సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. సోమవారం కురిసిన భారీ వర్షాలకు నెల్లూరునగరంలోని పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఆదివారం అర్ధరాత్రి నుంచే వర్షాలు ప్రారంభమయ్యాయి. వర్షం కోసం ఎదురుచూస్తున్న ప్రజలకు భారీ వర్షాలు సంతోషం కలిగించినా తుపాన్ భయం వెంటాడుతోంది.

- వర్షంతో ఆనందం..
- నేడు, రేపు భారీ వర్షాలు
- అధికారులు అప్రమత్తం
- 146 కేంద్రాలు గుర్తింపు
- మత్స్యకారులు వేటకు వెళ్లొద్దు : కలెక్టర్

నెల్లూరు నగరంలో నిలిచిన వర్షపునీరు

ప్రజాశక్తి -నెల్లూరుప్రతినిధి

బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా భారీ నుంచి అతిభారీ వర్షాలు పడుతాయి. అగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం కొనసాగుతుందని విశాఖపట్నం వాతావరణ శాఖ హెచ్చరించింది. నేడు,రేపు ఓ మోస్తరు వర్షం పడే అవకాశం ఉంది. అక్కడక్కడా ఈదురుగాలు వీచే అవకాశం ఉంది. గంటకు 35 నుంచి 45 కిలో మీటర్లు, గరిష్టంగా 55కిలో మీటర్లు గాలులు వీచే అవకాశం ఉంది. సోమవారం కావలిలో 133.6 మిమి. నెల్లూరులో 100.4 మి.మి వర్షపాతం నమోదైంది. జిల్లాలోనే అ న ే క్ ప్రాంతాల్లో ఆదివారం అర్ధరాత్రి నుంచి భారీ వర్షాలు కురిశాయి. ముందుజాగ్రత్త చర్యల్లో భాగంగా కలెక్టర్ ఆనంద్ పాఠశాలలు, కళాశాలలకు సెలవులు ప్రకటించారు. గాంధీ . బొమ్మ, ట్రంకురోడ్డు, మాగుంట లేవుట్‌తోపాటు నగరంలోని అనేక చోట్ల భారీ వర్షాలు కురిశాయి. జిల్లాలోనూ భారీగా వర్షాలు పడ్డాయి. విడవలూరు 168.6, మిమి, అల్లూరు 153.6, కొడవలూరు 112.2. బుచ్చిరెడ్డిపాళెం, 116. కోవూరు 113.8 కలిగిరి 109.4, బోగోలు 132.4 సంగం 126, మిమి వర్షపాతం నమోదైంది. నెల్లూరు నగరంలోని ముత్తుకూరు గేటు, ఆత్మకూరు బస్టాండ్, విజయమహల్ గేటు వద్ద అండర్ బ్రిడ్జిలు నీటిలో మునిగాయి. కొత్తూరు, ఇందిరమ్మ కాలనీ, సుందరయ్య కాలనీలతోపాటు పలు ప్రాంతాల్లో నీళు వచ్చాయి. ట్రంకురోడ్డులో డ్రెయిను పొంగి రోడ్లమీదకు వచ్చాయి. మున్సిపల్ అధికారులు జెసిబిల సాయంతో డ్రెయినేజీ క్లియర్ చేశారు. జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నందున జన జీవనానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ ఆనంద్ తెలిపారు. జిల్లాలో భారీ వర్షాల ప్రభావం, చేపట్టిన ముందస్తు చర్యలపై కలెక్టర్ మీడియాతో మాట్లాడారు. ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో జిల్లాలో ఓ మోస్తరు వర్షాలు కురుస్తున్నట్లు చెప్పారు. జిల్లావ్యాప్తంగా రెవెన్యూ, పోలీసు అధికారులను అప్ర మత్తం చేశామన్నారు. అంగన్ వాడీ కేంద్రాలకు, పాఠశాలలకు లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టామని చెప్పారు. 161 బోట్లు సముద్రంలో వేటకు వెళ్లగా అన్ని బోట్లను కూడా తిరిగి రప్పించారు. 650మంది మత్స్యకారులను సురక్షితంగా వెనక్కి రప్పించినట్లు చెప్పారు. అల్పపీడనం తుపానుగా మారితే ప్రజలను సురక్షితంగా తరలించేందుకు 146 పునరావాస కేంద్రాలను పరిశీలించినట్లు చెప్పారు. ఒకటి, రెండు రోజుల్లో అవసరాన్ని బట్టి 9 మండలాల్లో 42 గ్రామాల్లో ఈ కేంద్రాల ఏర్పాటుకు అన్ని ముందస్తు చర్యలు చేపట్టామన్నారు. సోమశిల, కండలేరు జలశయాలకు ఎటువంటి ప్రమాదం లేదని చెప్పారు. సోమశిలకు వరద ప్రవాహం పెరిగితే ముంపునకు గురయ్యే 127 గ్రామాల్లోని ప్రజలను అప్రమత్తం చేశామని, ఎప్పటిప్పుడు పరిస్థితిని సమీక్షిస్తూ రెవెన్యూ అధికారులకు ఆదేశిలిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతానికి ఎటువంటి ప్రమాదం లేదని చెప్పారు. పెన్నా నది పరివాహక ప్రాంతంలో పెన్నా రక్షణ గోడలను పరిశీలించాలని ఇరిగేషన్, రెవెన్యూ అధికారులకు ఆదేశాలిచ్చామన్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే ఎదుర్కొనేందుకు ఇసుకబస్తాలు సిద్ధం చేసుకోవాలని సూచించినట్లు చెప్పారు. పూరిళ్లలోని ప్రజలు అప్రమత్తంగా ఉంటూ సమీపంలోని సురక్షితమైన భవనాల్లోకి వెళ్లేందుకు సిద్ధంగా ఉండాలని చెప్పారు. ఎటువంటి విపత్కర పరిస్థితులను ఎదుర్కొనేందుకు వెంకటగిరిలో ఒక ఎస్‌డిఆర్‌ఎఫ్ బందం, నెల్లూరులో ఒక ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందం అందుబాటులో ఉన్నట్లు చెప్పారు. జిల్లా ప్రజలెవరూ భయపడాల్సిన అవసరం లేదని, మరో మూడ్రోజులు మాత్రం అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు.

మాగుంట లే అవుట్ అండర్ బ్రిడ్జి వద్ద..

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న దృశ్యం

పంచాయతీ వారోత్సవాలు

ప్రజాశక్తి-నెల్లూరు :రూరల్ నియోజకవర్గ పరిధిలోని అమం చర్లలో పల్లెపండుగ-పంచాయతీ వారోత్సవాలు ఘనంగా ప్రారంభించారు. సోమవారం నిర్వహించిన ఈ కార్యక్రమాల్లో ముఖ్య అతిథిగాటిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూరల్ నియోజకవర్గ అభివద్దే లక్ష్యంగా నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పనిచేస్తున్నారన్నారు. తొలుత ఆమంచర్ల గ్రామంలో రూ. 20 లక్షల నిధులతో డ్రెన్ లకు ,సిసి రోడ్లు కు శంకుస్థాపన చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ,ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు రూరల్ నియోజకవర్గంలో వారం రోజులపాటు ఈ పల్లె పండగ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ బి. గంగా భవాని, ఎం.పి.డి.ఓ. శైలేంద్ర బాబు, క్లస్టర్ ఇన్చార్జ్ జలదంకి సుధాకర్, వేదగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ ఇందుపూరు శ్రీనివాసులు రెడ్డి, ఎంపిపి బూడిద విజయ్ కుమార్ యాదవ్, సర్పంచ్ కుందుకూరు రమణమ్మ, ఎం.పి.టీ.సీ. సాదినేని హనుమా యమ్మ, జెడ్పీ కోఆప్షన్ మెంబర్ షేక్ అల్లా భక్షు, ఉపసర్పంచ్ మల్లినేని వేణునాయుడు ఉన్నారు.

ఎంఎల్‌ఎ 'కోటంరెడ్డి' విస్తృత పర్యటన

ప్రజాశక్తి-నెల్లూరు :వాతావరణ శాఖ జిల్లాకు తుఫాన్ హెచ్చరికలు చేసిన నేపథ్యంలో రూరల్ ఎంఎల్ఏ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి సోమవారం తన నియోజకవర్గ పరిధిలోని లోతట్టు ప్రాంతాలను సందర్శించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా అప్రమత్తంగా ఉండాలని ఎటువంటి అవసరం ఉన్నా రూరల్ ఎంఎల్ఏ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు. లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు నిలిచే అవకాశాలు ఉండడంతో ఆ ప్రాంత ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా ఉండేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

మద్యం షాపుల లాటరీ ప్రక్రియ ప్రశాంతం

ప్రజాశక్తి-నెల్లూరు :జిల్లాలో మద్యం దుకాణాల కేటాయింపునకు సంబంధించిన లాటరీ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసినట్లు కలెక్టర్ ఒ.ఆనంద్ వెల్లడించారు.సోమవారం నగరంలోని కె.వి.ఆర్ పెట్రోల్ బంకు సమీపంలో ఉన్న వెంకటేశ్వర కస్తూరిబా కళాక్షేత్రంలో మద్యం దుకాణాల కేటాయింపునకు లక్కీడిప్ ప్రక్రియను ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. లాటరీ ప్రక్రియ మధ్యాహ్నం ఒంటిగంట వరకు కొనసాగింది. అనంతరం కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో మద్యం దుకాణాల కేటాయింపు లక్కీడిప్ ప్రక్రియ ప్రశాంతంగా , పారదర్శకంగా పూర్తి చేశామన్నారు. జిల్లాలో 182 మద్యం దుకాణాలకు 3,872మంది దరఖాస్తులు దాఖలు చేయగా, 182 మద్యం షాపులకు లాటరీ ద్వారా 182 మందిని ఎంపిక చేశామన్నారు. ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసులు, అసిస్టెంట్ కమిషనర్ దయాసాగర్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీని వాసులునాయుడు, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ రమేష్, డిపో సూపరింటెండెంట్ ఆయోషా బేగం, ఎక్సైజ్ పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు.

లాటరీ ద్వారా షాపులను ఎంపిక చేస్తున్న కలెక్టర్ ఓ ఆనంద్

కారు బోల్తా- ఇద్దరు మహిళలు దుర్మరణం

నలుగురికి తీవ్రగాయాలు

ప్రజాశక్తి-వలేటివారిపాలెం

కారు బోల్తాపడడంతో ఇద్దరు మహిళలు దుర్మరణం చెందారు. మరో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈసంఘటన నెల్లూరు జిల్లా వలేటివారిపాళెం మండలం, కొండారెడ్డి మలుపు వద్ద సోమవారం తెల్లవారు జామున చోటు చేసుకుంది. పోలీసుల సమాచారం మేరకు..నందలపూరులోని ఓ వివాహానికి కారులో ఆరుగురు వెళ్లారు. మండలంలోని కొండారెడ్డిపల్లి మలుపు వద్ద కారు డ్రైవర్ కునుకు తీశాడు. కారు అదుపు తప్పి రోడ్డు మార్జిన్ దిగి కాలువలోకి వెళ్లిబోల్తా పడింది. దీంతో పోకూరు ఎస్‌సి కాలనీకి చెందిన కాలే సామ్రాజ్యం (55) అక్కడికక్కడే దుర్మరణం చెందింది. లింగాబత్తిన సులోచన (65) ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యంలోనే మృతిచెందింది. పర్రె చినకొండమ్మ, ప్రియదర్శిని, అమరావతి, ఉదయశ్రీ లకు తీవ్ర గాయాలయ్యాయి. వీరిలో అమరావతి, ఉదయశ్రీ లను మెరుగైన వైద్యం కోసం ఒంగోలు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. సమాచారం తెలుసుకున్న వలేటివారి పాలెం ఎస్ఐ మరిదినాయుడు సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కందుకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

మృతిచెందిన కాలే సామ్రాజ్యం

మృతురాలు సులోచన

ప్రమాదం జరిగిన సమాచారం తెలుసుకున్న కందుకూరు ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు కందుకూరు ప్రభుత్వాస్పత్రికి వెళ్లారు. మృతుల కుటుంబాలకు దైర్యం చెప్పారు. ఈ సందర్భంగా క్షతగాత్రులకు మెరుగైన వైద్య చికిత్సలు అందాంచాలని వైద్యులకు సూచించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

క్షతగాత్రులను పరామర్శిస్తున్న ఎంఎల్‌ఎ 'ఇంటూరి

పెరిగిన 'రాళ్లపాడు' నీటిమట్టం

9 అడుగులకు చేరిన నీరు

ప్రజాశక్తి - లింగసముద్రం : తుపాన్ ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలకు రాళ్లపాడు ప్రాజెక్టు నీటిమట్టం పెరుగుతోంది. సోమవారం రాత్రికి నీటి మట్టం తొమ్మిది అడుగులకు చేరింది. ప్రాజెక్ట్ ఎగువ ప్రాంతాల నుండి వస్తున్న నీటితో నీటిమట్టం పెరుగుతోందని అధికారులు తెలిపారు. ప్రాజెక్టు వద్ద అధికారులు అప్రమత్తంగా ఉంటూ ఉన్నతాధికారులకు ఎప్పటికప్పుడు సమాచారాన్ని తెలియజేస్తున్నారు.ఇంకా రెండు రోజులు వర్షాల ప్రభావం ఉండడంతో ప్రాజెక్టు నీటిమట్టం పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

రాళ్లపాడు ప్రాజెక్టు

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎంపిడిఒ

ప్రజాశక్తి - లింగసముద్రం : అల్పపీడనం,తుపాన్ కారణంగా మండలం లోని ప్రజలను అప్రమ్తం చేయాలని మండల పరిషత్ అభివద్ధి అధికారి కట్టా శ్రీనివాసులు సిబ్బందికి సూచించారు.సోమవారం ఆయన ఇక్కడ మాట్లాడారు. రానున్న రెండు రోజులు భారీ నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున గ్రామాల్లో సిబ్బంది అందుబా టులో ఉండాలన్నారు. గ్రామాల్లోని పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలియజేయాలన్నారు. ఎటువంటి విపత్కర పరిస్థితులు ఎదురైనా వాటిని ఎదురుకునేందుకు సిద్ధంగా ఉండాలని సిబ్బందికి తగు సూచనలు చేశారు.

నోడల్ ఆఫీసర్‌గా ఆదిశేషయ్య

ప్రజాశక్తి-నెల్లూరు

తుపాన్ హెచ్చరికల నేపథ్యంలో జిల్లా నోడల్ ఆఫీసర్‌గా చీఫ్ జనరల్ మేనేజర్ కె. ఆదిశేషయ్యను నియమిస్తూ విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ వాతావరణ శాఖ తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కె.సంతోష రావు తనను జిల్లా నోడల్ ఆఫీసర్ గా నియమించారన్నారు. చైర్మన్ ఆదేశాలు సారం తాను నగరంలో అందుబాటులో ఉంటామన్నారు.

ఆదిశేషయ్య

నేడు గుడ్లూరులో 'పల్లె పండుగ'

ప్రజాశక్తి-కందుకూరు :రాష్ట్ర ప్రభుత్వము ఎంతో ప్రతిష్టాత్మంగా నిర్వహిస్తున్న పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా కందుకూరు నియోజకవర్గం గుడ్లూరు మండలంలో నేడు 10:30 కు దారకనిపాడు పంచాయతీ, 11 గంటలకు దప్పలంపాడు పంచాయతీలలో అంతర్గత సి.సి రోడ్ల శంకుస్థాపన కార్యక్రమం జరుగును.ముఖ్య అతిథిగా ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొంటారని ఎంయల్ఎ కార్యలయం తెలిపింది.

జర్నలిస్టులకు త్వరలో ఇళ్ల స్థలాలు : పొంగూరు

ప్రజాశక్తి-నెల్లూరు : జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టులకు త్వరలోనే ఇళ్ల స్థలాలు మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకుంటానని రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ జిల్లా జర్నలిస్టులకు హామీ ఇచ్చారు. సోమవారం నెల్లూరు కార్పొరేషన్ కార్యాలయంలో మంత్రి నారాయణను పలువరు జర్నలిస్టులు కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి స్పందిస్తూ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు ప్రభుత్వం కృత నిశ్చయముతో ఉన్నట్లు పేర్కొన్నారు. త్వరలోనే స్థల సేకరణపై అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకుంటానని హామీ ఇచ్చారు. పలువురు జర్నలిస్టుల పాల్గొన్నారు.

ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు

అధికారులు అప్రమత్తంగా ఉండాలి - మంత్రి నారాయణ ఆదేశాలు

ప్రజాశక్తి-నెల్లూరు :తుఫాను ప్రభావం వల్ల జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ అధికారులను ఆదేశించారు. సోమవారం రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి తుఫాను నేపథ్యంలో తీసు కోవాల్సిన చర్యల పై నగరంలోని మున్సిపల్ కార్యాలయం నుండి మున్సిపల్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్నందున లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. రాష్ట్రంలో ఎక్కడా కూడా వర్షాల వల్ల ప్రాణ నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాల అధికారులకు సూచించారు. రాష్ట్రంలో ఈనెల 14వ తేదీ నుండి 17వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరిక నేపథ్యంలో అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. కమిషనర్ సూర్య తేజ,డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, అడిషనల్ కమిషనర్ శర్మద,డిప్యూటీవ్ కమిషనర్ చెన్నుడు, ప్రజా ఆరోగ్య శాఖ ఎస్.ఇ రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు చర్యలకు అధికారులు సిద్ధం

జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నందున జన జీవనానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ ఆనంద్ తెలిపారు. జిల్లాలో భారీ వర్షాల ప్రభావం, చేపట్టిన ముందస్తు చర్యలపై కలెక్టర్ మీడియాతో మాట్లాడారు. ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో జిల్లాలో ఓ మోస్తరు వర్షాలు కురుస్తున్నట్లు చెప్పారు. జిల్లావ్యాప్తంగా రెవెన్యూ, పోలీసు అధికారులను అప్రమత్తం చేశామన్నారు.

విద్యుత్ శాఖ అప్రమత్తం

తుపాన్ కారణంగా జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో విద్యుత్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా వుండాలని ఎపిఎస్పిడిసిఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కె. సంతోష రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎపిఎస్ పిడిసిఎల్ పరిధిలోని నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, కడప, కర్నూలు, నంద్యాల, అనంతపురం, సత్యసాయి జిల్లాల పరిధిలో తుఫాను కారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడిన సందర్భాల్లో విద్యుత్ పునరుద్ధరణ పనుల పర్యవేక్షణకు నోడల్ ఆఫీసర్లను నియమించినట్లు తెలిపారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : మేయర్

భారీ వర్షాలకు నగర పాలక సంస్థ అన్ని విభాగాల అధికారులు, సచివాలయ సెక్రటరీలు, సిబ్బంది ఏలాంటి విపత్కర పరిస్థితులనైనా దీటుగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నారని మేయర్ తెలిపారు. భారీ వర్షాల సూచనల నేపథ్యంలో కార్పొరేషన్ ఇండోర్, ఔట్ డోర్ సిబ్బంది అంతా యుద్ధ ప్రాతిపదికన సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని మేయర్‌తెలిపారు.

కందుకూరు నియోజకవర్గంలో భారీ వర్షం

ప్రజాశక్తి-కందుకూరు : నియోజకవర్గం లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. కందుకూరు, ఉలవపాడు మండలాల్లో 100 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. గుడ్లూరు, లింగసముద్రం, వలేటివారిపాలెం మండలాల్లోనూ 70 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. అల్పపీడనం ప్రభావం వల్ల కురుస్తున్న వర్షాలతో రాళ్లపాడు రిజర్వాయరుకు కొంత నీరు చేరింది. రాత్రి 8 గంటల సమయానికి దాదాపు 9 అడుగుల నీరు వచ్చింది. ఉప్పుటేరు, మన్నేరు తోపాటు ఎలికేరు, పంది వాగు, ఎర్ర వాగు తూమలేరులో నీటి ప్రవాహం సాగింది. స్థానికంగా వర్షాలు వల్ల గుడ్లూరు మండలంలోని పాజేర్ల ,మోచర్ల ,చేవూరు, కొత్తపేట తో పాటు ఉలవపాడు మండలంలోని వీడేపల్లి, భీమవరం, రాజుపాలెం, సుబ్బరాయుడు సత్రం, చాగల్లు చెరువులకి కొంత నీరు చేరింది. రెండు రోజులు పాటు వర్షాలు ఇలాగే నియోజకవర్గంలో కురిస్తే చిన్నా చితక చెరువులు పూర్తిగా నిండే అవకాశం ఉంది. బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడడం వల్ల కందుకూరు నియోజకవర్గంలో ఈ నెల 17వ తేదీ వరకు భారీ వర్షాలు కొనసాగే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. బుధ,గురువారాల్లో భారీ వర్షాలతో పాటు పిడుగులు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. భారీ వర్షాలు కురుస్తుండటంతో రెవెన్యూ అధికారులు అప్రమత్తమయ్యారు. కందుకూరు సబ్ కలెక్టర్ శ్రీ పూజ గుడ్లూరు, ఉలవపాడు మండలాల్లో సముద్ర తీర గ్రామాలను సందర్శించి తుఫాను షెల్టర్‌లను పరిశీలించారు. మండలంలోని రెవెన్యూ అధికారులను ఆమె అప్రమత్తం చేశారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-ఉలవపాడు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద కందుకూరు నియోజకవర్గం ఉలవపాడు మండలం పెద్దపట్టపు పాలెం గ్రామంలో 34.86 లక్ష రూపాయలు నిధులతో నూతన సిసి రోడ్లు, చాకిచెర్ల గ్రామంలో 30.53 లక్ష రూపాయలతో సిసి రోడ్లు, చాగోల్లు గ్రామంలో 27 లక్షల రూపాయలతో సిసి రోడ్లు నిర్మాణానికి ఎంయల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారు. ఎంఎల్ఎ నాగేశ్వరరావు మాట్లాడుతూ గత ప్రభుత్వం పంచాయతీ రాజ్ వ్యవస్థను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. ప్రజలు ఎంతో నమ్మకంతో కూటమి ప్రభుత్వమును అధికారాములోకి తీసుకువచ్చారని, ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్రంలోని అన్ని పంచాయతీల మౌలిక వసతులు కల్పన కోసం కషి చేస్తున్నారన్నారు. ఉలవపాడు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాచగల్లు సుబ్బారావు, ఎంపిడివో విజయ, పంచాయతీ రాజ్ డిఇ వెంకటేశ్వరరావు, చాకిచెర్ల, పెదపట్టపుపాలెం, చాగొల్లు గ్రామ పార్టీ అధ్యక్షులు మిరియం మల్లికార్జున, ఆవుల రఘు, తమ్మినేని శ్రీనివాసులు నాయకులు పేయ్యాల అశోక్, సున్నపు రామకష్ణ, ఆవుల జయరాం, రామ్మూర్తి, వాసు, సుదర్శి సాంబయ్య సుదర్శి శీను, చేతల భాస్కరరావు కొప్పోలు రవి, కారసాల అంకపనాయుడు, వల్లూరి వెంకటరమణయ్య, వర్ధినేని శ్రీనివాసులు, వర్ధినేని వెంకటరావు రాయపాటి మహేశ్వరరావు, కారసాల శీను ,కడియాల సుబ్బారావు ఉన్నారు.

శంకుస్థాపన చేస్తున్న ఎంఎల్‌ఎ 'ఇంటూరి'

తీర ప్రాంత గ్రామాల్లో పర్యటిస్తున్న సబ్ కలెక్టర్

తీరప్రాంత గ్రామాల్లో సబ్ కలెక్టర్ పర్యటన

ప్రజాశక్తి-గుడ్లూరు

గుడ్లూరు మండలంలోని తీర ప్రాంత గ్రామాలైన కర్లపాలెం ,సాలిపేటలో కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ సోమవారం పర్యటించారు. సముద్రం ఒడ్డున ఉండే తీర ప్రాంత గ్రామాల ప్రజల ను వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులను సబ్ కలెక్టర్ ఆదేశించారు. సాలిపేటలో ఉన్న తుఫాను షెల్టర్ లో అధికారులకి దిశ నిర్దేశం చేశారు. బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావం వలన ఈ ప్రాంతంలో అధిక వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున 24 గంటలు అధికారులు అందుబాటులో ఉండి పరిస్థితిని సమీక్షించి లోతట్టు ప్రాంత ప్రజలకి ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. నిత్యవసర సరుకుల తోటి విద్యుత్ సరఫరా తాగునీరు అందుబాటులో ఉంచాలని సబ్ కలెక్టర్ తెలిపారు. మత్స్యకారులు ఎట్టి పరిస్థితుల్లోనూ చేపల వేటకి వెళ్ళరాదని హెచ్చరించారు. తుఫాన్‌ను అంచినా వేసుకుని రావూరు ,చేవూరు తుఫాను షెల్టర్లతోటి బండ్లమాంబ ,రామదూత ఆశ్రమాలను కూడా లోతట్టు ప్రాంత వాసులకి రక్షణ కల్పించే విధంగా తగిన చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వై వెంకటేశ్వర్లు తాసిల్దారు సువర్ణ సీఐ మంగారావు ఎస్ఐ వెంకటరావు పాల్గొన్నారు.

పూడిక తీత పనులు చేస్తున్న దృశ్యం

పలు ప్రాంతాల్లో పూడికతీత పనులు

ప్రజాశక్తి-నెల్లూరు :నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని ప్రధాన కాలువలతో పాటు డ్రైను కాలువల్లో పూడికతీత పనులను చేపట్టడంతో వర్షపు నీటి ప్రవాహానికి ఏలాంటి అడ్డంకులు లేవని కమిషనర్ సూర్యతేజ స్పష్టం చేశారు. నగరంలో కురుస్తున్న భారీ వర్షాలకు నగర వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న సహాయక చర్యలను ఆయన సోమవారం ప్రత్యక్షంగా పర్యవేక్షించారు.

మురగల్లలో సిపిఎం శాఖ మహాసభ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

మండలంలోని మురుగళ్ళ గ్రామంలో సోమవారం సిపిఎం ఆధ్వర్యంలో మురుగళ్ళ శాఖ సమావేశం నిర్వహించారు. పదిమంది సభ్యులకు గానూ 9మంది హాజరయ్యారు. గ్రామంలో పలు సమస్యలపై సభ్యులతో చర్చించారు. అనంతరం మురుగళ్ళ నూతన శాఖ కార్యదర్శిగా తోడేటి రఘురామ్ (రాము)ను ఏకగ్రీవంగా శాఖ సభ్యులు ఎన్నుకున్నారు. తోడేటి పెంచలరావు, గొర్రెపత్తి పెంచలయ్య, పోలిపోగు వెంకటేశ్వర్లు, తోడేటి వెంకటేశ్వర్లు, పోలిపోగు నరసయ్య తదితరులున్నారు.

మద్యం దుకాణాలు కేటాయింపు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో 13 మద్యం దుకాణాలకు సోమవారం నిర్వహించిన లాటరీ ద్వారా కొత్త లైసెన్సుదారుల ఎంపిక ముగిసింది. మున్సిపల్ పరిధిలోని నాలుగు దుకాణాలకు జి.సుబ్బారావు, బి.శ్రీకాంత్, ఎం.కృష్ణకాంత్, పి.పిచ్చిరెడ్డి షాపులు పొందారు. అదేవిధంగా ఆత్మకూరురూరల్ బి వెంకటేశ్వర్లు, కె.సుప్రజ, ఎఎస్‌పేట మండలాల్లో జి.వెంకట లావణ్య, వి.మల్లికార్జునరావు, కలువాయి మండలంలో ఎం.దయాకర్ రెడ్డి, పి.పిచ్చిరెడ్డి, అనంతసాగరం మండలంలో కె మోహన్, ఎం.శాంతి, ఎం.బ్రహ్మయ్య షాపులు దక్కించుకున్నారు. వీరు 16వ తేదీ నుంచి దుకాణాలు ఏర్పాటు చేసుకోనున్నారు.

ప్రజాశక్తి -వరికుంటపాడు : వరికుంటపాడులో రెండు వైన్ షాపులు ఉన్నాయి. ఆ షాపులను దక్కించుకునేందుకు పోటాపోటీగా ధరఖాస్తులు చేసుకున్నారు. షాపు నెంబర్ 113కి 28మంది దరఖాస్తు చేసుకోగా పెండ్యాల శ్రీనివాసులకు లాటరీ ఆయనను వరించింది. షాపు నెంబర్ 114కి 27మంది ధరకస్తూ చేసుకోగా కాకొల్లు నాగేశ్వర్‌ను లాటరీ వరించింది.

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలంలోని మూడు మద్యం షాపులకు 81మంది మద్యం వ్యాపారస్తులు దరఖాస్తులు చేసుకున్నారు. సోమవారం నెల్లూరులోని కస్తూర్బా కళాక్షేత్రంలో లాటరీ విధానంలో మద్యం షాపులు ముగ్గురు వ్యాపారస్తులను ఎంపిక చేశారు. అనంతసాగరం 146 మద్యం షాపునకు కె.మోహన్, 147 మద్యం షాపుకు ఎం.శాంతి, 148 మద్యం షాపునకు ఎం.బ్రహ్మయ్య లాటరీ విధానంలో మద్యం షాపులు వ్యాపారస్తులు దక్కించుకున్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : ప్రొహిబిషన్ సర్కిల్ పరిధిలోని ఉదయగిరి, దుత్తలూరు, మర్రిపాడు, సీతారాంపురం మండలాల్లోని 12 మద్యం షాపులకు ఎంపిక చేసినట్లు ప్రొహిబిషన్ సిఐ తన్నీరు లక్ష్మణ్‌స్వామి పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ నెల్లూరులో లాటరీ పద్ధతి ద్వారా ప్రొహిబిషన్ జిల్లా అధికారులు మద్య షాపులను దరఖాస్తు చేడుకొన్న వారి దరఖాస్తులను డ్రా తీసి మండల వారీగా విజేతలుగా నిలిచిన వారికి కేటాయించారు. అందులో భాగంగా ఉదయగిరి పట్టణంలోని మూడు షాపులకు వీరంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, మున్నేపల్లి ప్రభాకర్ రెడ్డి, జూపల్లి రాజారావు లక్కీడ్రా ద్వారా మద్యం షాపులను కైవసం చేసుకున్నారు. అలాగే దుత్తలూరు మండలంలోని రెండు షాపులకు సింగవరపు శరత్‌కుమార్ లంబాడి షణ్ముఖం. మర్రిపాడు ఐదు షాపులకు మునగాల సుబ్రహ్మణ్యం కోసూరి సత్యం కోట విజయభాస్కర్ రెడ్డి మాలేపాటి సురేష్ మునగచర్ల వెంకటేశ్వర్లు. సీతారాంపురం మండలంలో చెన్నూరు రాజశేఖర్, ఉంట నరసింహులు లక్కీడ్రా ద్వారా మద్యం షాపులు కైవసం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ మద్యం షాపులు 16 నుంచి ఆయా షాపుల్లో మద్యం విక్రయాలు జరుగునని తెలిపారు.

ప్రజాశక్తి-జలదంకి : రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన మద్యం దుకాణాలు లక్కీ డ్రాలో జలదంకి మండలంలో ముగ్గురు నిర్వాహకులు ఎంపికయ్యారు. మండలంలో మొత్తం 48 అభ్యర్థులు మద్యం దుకాణాలకు దరఖాస్తులు చేసుకున్నారు. సోమవారం జరిగిన లక్కీడ్రాలో ముగ్గురు ఎంపికయ్యారు. జలదంకికి చెందిన షాప్ నెంబర్ 53ను బోట్లగుంట హరిబాబు, బ్రాహ్మణక్రాకకు చెందిన షాప్ నెంబర్ 54ను పచ్చ మనీషాచౌదరి, అన్నవరంకు చెందిన షాప్ నెంబర్ 55 సాధనాల బుజ్జమ్మ దక్కించుకున్నారు.

16న జాబ్‌మేళా

ప్రజాశక్తి-కావలి

ఎపి స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎంప్లాయిమెంట్ ఆఫీసు, సీడాప్ సంయుక్తంగా 16న కావలి విఎస్‌యు పీజీ కాలేజీలో ఉదయం 9 నుండి 4గంటల వరకు జాబ్‌మేళా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎ.పి.ఎస్. ఎస్.డి.సి. జిల్లా స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ అబ్దుల్ ఖాయుమ్, జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ వినయ్ కుమార్, విక్రమ సింహపురి యూనివర్సిటీ పీజీ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ "వీరారెడ్డి తెలియజేశారు. ఈ జాబ్‌మేళాలో ఫ్లిప్ కర్ట్, మెడ్ ఫ్లెక్స్, శ్రీరామ్ ఫైనాన్స్, ఇన్నోవోసోర్స్ కంపెనీలు ఇంటర్వ్యూలు నిర్వహించి, ఉద్యోగాలు కల్పిస్తారు. కావున నిరుద్యోగ యువత అందరూ ఈ జాబ్‌మేళాలో పాల్గొని ఈ సదవకాశం సద్వినియోగం చేసుకోవాలన్నారు. కావున జిల్లాలో ఉన్న ఎస్ఎస్‌సి నుండి డిగ్రీ (ఎనీ), ఐటిఐ, డిప్లొమా చదివిన నిరుద్యోగ యువత అందరూ ఈ సదవకాశాన్ని ఉపయోగించుకోవచ్చున్నారు. ఈ జాబ్ మేళాలో పాల్గొనే యువతీ యువకులు ఆధార్ కార్డ్ జెరాక్స్, బయో డేటా, రెస్యూమ్ తీసుకురావాలని తెలిపారు. మరిన్ని వివరాలకు నెంబర్ 6301543185, 7286822789లను సంప్రదించాలన్నారు.

కన్వెన్షన్‌ను ప్రారంభిస్తున్న ఎంఎల్‌ఎ కావ్య క్రిష్ణారెడ్డి

'ఎస్ఎస్ఆర్' కన్వెన్షన్ ప్రారంభం

ప్రజాశక్తి-కావలి

టిడిపి మహిళా నాయకురాలు సింగంశెట్టి పద్మావతి శ్రీదేవి - డాక్టర్ ఎస్.వెంకటరమణ దంపతులు పట్టణం మద్దూరుపాడులో నూతనంగా నిర్మించిన ఎస్ఎస్ఆర్ కన్వెన్షన్‌ను కావలి ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డి ఆదివారం రాత్రి ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవాన్ని చేసిన ఎంఎల్‌ఎకు కన్వెన్షన్ యజమానులు, స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. అన్ని వసతులతో, తక్కువ ధరకు అందరికీ ఉపయోగపడేలా చూడాలని ఎంఎల్ఎ వారిని కోరారు. మంచి ఉన్నత స్థాయిలోకి రావాలని ఎంఎల్ఎ వారిని ఆశీర్వదించారు. కార్యక్రమంలో కావలి పట్టణ టిడిపి అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, స్థానిక వార్డు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఎంఎల్‌ఎకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న దృశ్యం

ఎంఎల్‌ఎను కలిసిన విద్యుత్ ఎడిఇ

ప్రజాశక్తి-కావలి

ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డిని కావలి ఎలక్ట్రికల్ ఎ.డి.ఇ. రవికుమార్ రెడ్డి, స్థానిక ఎంఎల్ఎ కార్యాలయంలో సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందజేశారు. రానున్న వర్షాల నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, అంతరా యంలేని విద్యుత్ సరఫరా అందించాలని, ఎప్పటికప్పుడు పరిస్థితులను పరిశీలిస్తూ, ప్రమాదాలకు తావు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఎంఎల్ఎ విద్యుత్ ఆఫీకారులను కోరారు. కార్యక్రమంలో విద్యుత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.ఎస్.బెనర్జీ పాల్గొన్నారు.

జిల్లాలో విస్తారంగా వర్షాలు

కేతమన్నేరువాగు వద్ద పరిశీలిస్తున్న పోలీసులు

ప్రజాశక్తి-మర్రిపాడు

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా సోమవారం తెల్లవారుజాము నుండి మండల వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు పడుతున్నాయి. భారీ వర్షాలకు అధిక నీటి ప్రవాహం వల్ల వాగులు, వంకలు, చెరువులు, నీటికుంటలు పొంగిపొర్లి లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యే అవకాశం ఉందని తహశీల్దార్ స్వప్న రెవెన్యూ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. కనుక గ్రామా రెవెన్యూ అధికారులు, సచివాలయ సిబ్బంది వారివారి ప్రధాన కార్యస్థానాలలో ఉండి ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేస్తూ ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం జరుగకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కురిసిన వర్షాలకు పడమటినాయుడు పల్లి, చుంచులూరు వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న కేతమన్నేరు వాగు, సన్నువారిపల్లి వద్ద బొగ్గేరును ఎస్ఐ కె.శ్రీనివాసరావు పరిశీలించారు. వంతెనపై నుండి నీరు ప్రవహించడంతో రాకపోకలు సాగించరాదనీ హెచ్చరించారు. తుపాను ప్రభావంతో పరిసర ప్రాంతగ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.

బుచ్చిలో..

ముందస్తు జాగ్రత్తలు సర్పంచ్ పెంచలయ్య :

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : తుపాన్ ప్రభావంతో పెనుబల్లి గ్రామస్తులు ఎటువంటి ఇబ్బందులకు గురి కాకూడదని గ్రామ సర్పంచ్ సహాయక చర్యలు చేపట్టారు. మండలంలోని పెనుబల్లి గ్రామ సర్పంచ్ ఓడా పెంచలయ్య తమ గ్రామంలోని ప్రజలు తుపాన్ వల్ల ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ఉండాలన్న ఉద్దేశంతో సోమవారం ముందస్తు సహాయక చర్యలు చేపట్టారు. జెసిబిల సహాయంతో ఎస్‌సి కాలనీలోని సైడ్ డ్రెయిన్‌లోని పూడిక, మురుగు నీటిని తీయించి సకాలంలో వర్షపు నీరు మురుగు కాలువ ద్వారా పోయేట్లు చేశారు. అనంతరం మినరల్ వాటర్‌ప్లాంటును సందర్శించి మంచినీరు ప్రతి ఒక్కరికీ అందేలా చూడాలని సూచించారు. కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి, పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అనంతసాగరం : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం దృష్ట్యా సోమశిల ప్రాజెక్టు ద్వారా ఉత్తర, దక్షిణ కాలువకు నీటి విడుదలను నిలిపివేశారు. కండలేరు వరద కాలువకు నీటి విడుదల తగ్గించారు. వర్షాలు తగ్గిన వెంటనే ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు మరల నీటిని విడుదల చేస్తామని అధికారులు తెలిపారు.

నీట మునిగిన దివ్యాంగుల కాలనీ

ప్రజాశక్తి-కావలి : ముసునూరు దివ్యాంగుల కాలనీలో సోమవారం వికలాంగుల ఇళ్లన్నీ వర్షపు నీటితో నిండిపోయి ఉన్నాయి. రహదారులపై నీటితో పూర్తిగా నడుము లోతు వరకు నిటిమయమై ఉన్నాయి. ఇళ్లల్లోని వారు బయటికి రాక ఇబ్బందులు పడుతున్నారు. తక్షణం రోడ్లకు మట్టితోలి నీటిని నిలవకుండా కావలి ఎంఎల్ఎ, ఆర్.డి.ఒ. మున్సిపల్ కమిషనర్లు, ఎలక్ట్రికల్ డి.ఇ.లు పరిశీలించాలని, వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని టిడిపి విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కాలనీ ప్రెసిడెంట్ ఎం.వెంకట్రావు అధికారులకు విజ్ఞప్తి చేశారు.

ఇందిరమ్మ కాలనీలో కాలువ తీత పనులు

ప్రజాశక్తి-కావలి : ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డి ఆదేశాల మేరకు 16వ వార్డు న్యూ వినాయక కాలనీ, అట్టల ఫ్యాక్టరీ, చంద్రబాబు నాయుడు కాలనీ, వికలాంగుల కాలనీ, ఇందిరమ్మ కాలువ పూడికతీత పనులు సోమవారం జరుగుతున్నాయి కార్యక్రమంలో టిడిపి నాయకులు 16వ వార్డు ఇన్‌ఛార్జ్ ఇగుటూరి మాల్యాద్రి. మోర్ల శివకుమార్ గౌడ్, తాత వెంకటకృష్ణ గౌడ్, జనసేన వెంకట్రావు, రమణారెడ్డి, వెంకటేశ్వర్లు, ప్రసాదు, వెంకట రమణయ్య, చందు, తదితరులు పాల్గొన్నారు.

అనంతసాగరంలో..

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలంలోని పెన్నా పరిసర ప్రాంతాలలోని గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆత్మకూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కె.గంగాధర్ రావు పేర్కొన్నారు. సోమవారం మండలంలోని పెన్నా పరిసర ప్రాంతాలైన కచ్చి దేవరాయపల్లి, వెంగం నాయుడుపల్లి, పాత దేవరాయపల్లి గ్రామాలను ఆయన పరిశీలించారు. ఇళ్లల్లోకి వరద నీరు చేరితే వెంటనే అధికారులకు తెలియజేయాలని ప్రజలకు ఆయన సూచించారు. గౌరవరంలోని కాలువ వాగును ఆయన పరిశీలించారు. ఆయనవెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : తుపాను కారణంగా నారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లా కలెక్టర్ ఆనంద్ ఆదేశాల మేరకు మున్సిపల్ కార్యాలయంలో కంట్రోల్ రూమును ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్ తెలిపారు. ఆత్మకూరు పట్టణ ప్రజలకు అత్యవసర సేవల కోసం మున్సిపల్ కార్యాలయంలో 24 గంటలు అందుబాటులో ఉండేలా కంట్రోల్ రూమును ఏర్పాటు చేసినట్లు, అత్యవసర సహాయం కోసం 08627-796692కు సమాచారం ఇవ్వాలని కోరారు.



ఉదయగిరిలో..

ప్రజాశక్తి-ఉదయగిరి : తుపాన్ హెచ్చరికలు నేపథ్యంపై మండలం పరిధిలోని పంచాయతీ కార్యదర్శులతో ఎంపిడిఒ అప్పాజీ సోమవారం కార్యాలయంలో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వాతావరణ శాఖ మూడు రోజులపాటు తుపాను కారణంగా భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున సమాచారంతో మండలంలోని 17 పంచాయతీల్లో లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అధికారులు ముందస్తుగా చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం పంచాయతీ కార్యదర్శులకు పలు సూచనలు సలహాలు చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో సిఐ పరిశీలన

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : తుపాన్ హెచ్చరికలో భాగంగా మండల పరిధిలోని పలు గ్రామాలను సోమవారం ఆత్మకూరు సిఐ గంగాధర్ సందర్శించారు. బండారుపల్లి కల్వర్టు, జంగాలపల్లి వద్ద ఉన్న బొగ్గేరు వాగును అక్కడి పరిస్థితులను తెలుసుకున్నారు. సిఐ గంగాధర్ మాట్లాడుతూ రాబోయే నాలుగు రోజులు భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో స్థానికులు అప్రమత్తంగా ఉండాలని పలు సూచనలు తెలియజేశారు.

విడవలూరులో..

ప్రజాశక్తి-విడవలూరు : తుపాన్ హెచ్చరికలో భాగంగా కలెక్టర్ ఆదేశాల మేరకు తహశీల్దార్ కార్యాలయంలో మండల స్థాయి అధికారుల సమీక్ష సమావేశం నిర్వహించినట్లు తహశీల్దార్ చంద్రశేఖర్ సోమవారం తెలియజేశారు. ప్రతి అధికారి వర్షంపై ఎప్పటికప్పుడు సమాచారాన్ని తెలియజేయాలని, ప్రజలను అప్రమత్తం చేయాలని, అవసరమైన చోట తగిన ఏర్పాట్లు కల్పించడానికి సిద్ధంగా ఉండాలని తహశీల్దార్ తెలియజేశారు. 16వ తేదీ వరకు తుపాన్ హెచ్చరికలు ఉంటాయని, ప్రతి తుపాన్ షెల్టర్లను పరిశీలనచేస్తూ ముందంజ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ నగేష్ కుమారి, ఎస్ఐ నరేష్, పలుశాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : భారీ వర్షాలు, తుపాను నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బోగోలు తహశీల్దార్ సురేష్ బాబు పేర్కొన్నారు. తుపాను, భారీ వర్షాలు నేపథ్యంలో కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం బోగోల ఎంపిడిఒ కార్యాలయంలో మండలస్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ సురేష్ బాబు మాట్లాడుతూ తుపాను వచ్చే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్త సమీక్ష నిర్వహించామని, అన్నిశాఖల వారిని సమన్వయంతో తుపాను ఎదుర్కొనేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలని అధికారులకు సూచించామని తెలిపారు. తుపాన్ సమయంలో మండలంలో ఎటువంటి ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా చూసుకోవాలని అధికారులకు సూచించామన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అత్యవసరమైతే తప్ప ఎవరూ బయటికి రావద్దని, మత్స్యకారులు సముద్రం వేటకు వెళ్లరాదని, సముద్రతీర లోతట్టు ప్రాంత ప్రజలకు పునరావస కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి గోవిందరాజులు, మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

తుపాన్ షెల్టర్‌లు పరిశీలన

ప్రజాశక్తి-విడవలూరు : మండల పరిధిలోని రామతీర్థం ఉన్నప్పుడు ఈ పెద్దపాలెం, పల్లిపాలెం తదితర ప్రాంతాలను సోమవారం జెడ్‌పి సిఇఒ, ఎంపిడిఒ నగేష్‌కుమారి, ఆర్‌డబ్ల్యుఎఫ్ జగదీష్ పంచాయతీ కార్యదర్శులతో కలిసి పరిశీలించారు. గ్రామాల్లోని ప్రజలకు ఎటువంటి సమస్యలున్నా తక్షణమే పరిష్కరిస్తామని ముందస్తు సమాచారం ఇచ్చారు. ఈ తుపానుకు ఎవరు ఇబ్బంది పడకూడదని జిల్లా అధికారుల ఆదేశానుసారం ముందు జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో గ్రామంలోని పెద్ద కాపులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆహార పొట్లాలు పంపిణీ

ప్రజాశక్తి-వరికుంటపాడు : వరికుంటపాడులో తుపాన్ ప్రభావంతో సోమవారం ఉదయం నుంచి ఎడతెరపి లేకుండా వర్షం పడుతుంది. పిల్లాపేరు ఉప్పు వాగు ప్రవహిస్తుంది. పాఠశాలలకు, అంగన్‌వాడీ కార్యాలయాలకు ప్రభుత్వం సెలవు ప్రకటించింది. అందరు అప్రమత్తంగా ఉండాలని, ఎవరూ బయటకు రాకుండా ఉండాలని అవసరమైతేనే బయటకి రావాలని అధికారులు హెచ్చరించారు. అదేవిధంగా ఇతర ప్రాంతాల నుంచి వచ్చి బొగ్గు బట్టిలో పని చేస్తున్న గిరిజనులకు తూర్పు రొంపి దొడ్ల సర్పంచ్ కోళ్ల నాగేశ్వరీ, లక్ష్మి నరసయ్య సౌజన్యంతో టిడిపి నాయకులు మారంనేని రామకృష్ణ, చల్ల బ్రహ్మయ్య, చల్ల నాగయ్య ఆహార పొట్లాలను అందించారు.

నీట మునిగిన వరి

ప్రజాశక్తి-విడవలూరు : మండల పరిధిలోని మొదటి గ్రామంలో పంట చేతికి వచ్చే సమయానికి తుపాను ప్రభావంతో పండిన వరి తుపాను కారణంగా నీటిలో మునగడంతో రైతు ఉడత వెంకటేశ్వర్లు గుండెల్లో అలజడి మొదలైంది. సోమవారం తన వరి పొలాలు నీటి మునిగాయని సమాచారం తెలియడంతో లబోదిబోమంటూ పరిగెత్తి చూడగా వరి పొలాలన్నీ నీటి మునగరంతో ఒక్కసారిగా కుంగిపోయాడు. చుట్టుపక్కల పొలాల వారు సమాచారాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్తానని చెప్పడంతో కాస్త ధైర్యం తెచ్చుకొని తిరిగి గ్రామంలోకి వెళ్లారు రెండు మూడు రోజుల్లో పంట చేతికి వచ్చే సమయానికి ఈ విపత్తు సంభవించి పూర్తిగా దెబ్బతిన్నానని అధికారులు స్పందించి రైతులందరికీ న్యాయం చేయాలని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అప్రమత్తంగా ఉండాలి : ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డి

ప్రజాశక్తి-కావలి :

నియోజకవర్గంలోని ప్రజలందరూ తుపాన్ తీవ్రతపై అవగాహన కలిగి ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని కావలి ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డి తెలిపారు. ముఖ్యంగా అక్టోబర్ 14, 15 తేదీల్లో పిల్లలు, గర్భిణులు, చిన్నపిల్లల తల్లులు, వయో వృద్ధులు ఇల్లు విడిచి బయటకు రావద్దన్నారు. రెవెన్యూ శాఖ అధికారులు, సిబ్బంది, గ్రామ సచివాలయం వద్ద అందరికీ అందుబాటులో ఉండాలన్నారు. అవసరమైన చోట పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. కావలి నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి మండల కేంద్రంలో సహాయక కేంద్రాలు ఏర్పాటు చేసి, ఎవ్వరికీ ఏ కష్టం వచ్చినా ఆదుకునే విధంగా సచివాలయ ఉద్యోగులు, టిడిపి నేతలు సిద్ధంగా ఉండాలని కోరారు.

ముందస్తు సహాయక చర్యలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: ప్రస్తుతం కురుస్తున్న తుపాను వర్షాలతో ప్రజలు, రైతులు ఇబ్బందులు పడకుండా అన్ని శాఖలను సమన్వయం చేసుకుని అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఆత్మకూరు ఆర్‌డిఒ భూమిరెడ్డి పావని పేర్కొన్నారు. సోమవారం పెన్నా పరివాహక ప్రాంతాలైన ఆత్మకూరు మండలం అప్పారావుపాళెం మజారా కొట్టాలు, సంగం మండలం వీర్లగుడిపాడు, కోలగట్లతో పాటు ఎఎస్‌పేట మండలం కొండమీదకొండూరులో పర్యటించారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒ మాట్లాడుతూ రాబోయే మూడు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో ప్రజలు వాగులు, వంకలు, చెరువులు, కుంటలకు సమీపంలోకి వెళ్లకుండా ఉండాలని సూచించారు. పిడుగులు పడే అవకాశం ఉన్నందున రైతులు, పశువుల కాపర్లు పొలాల్లోకి వెళ్లకుండా ఉండాలని, తమ పాడి పశువులను సైతం ఇంటి వద్దనే ఉంచుకోవాలన్నారు. అన్నిశాఖల అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటారని, ఎటువంటి సమస్య ఎదురైనా వారి దృష్టికి తీసుకురావాలని సూచించారు. గర్భిణులకు వైద్యసేవలు అందించేందుకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని, అంతేకాక గ్రామాలల్లో అధికారులు పర్యవేక్షణ ఉంచేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. సోమశిల జలాశయానికి ఇన్‌ఫ్లో పెరిగి నీటిని విడుదల చేసే పక్షంలో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అవసరమైన బోట్లను అందించేలా ఉన్నతాధికారులను కోరి ఉన్నామని, ప్రజలు సైతం తమ సిబ్బందికి సహకరించాలన్నారు. ఏదైనా ఇబ్బందులు ఏర్పడిన సమయంలో ఆర్‌డిఒ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం నెంబర్ 9100948215కు సమాచారం అందించాలన్నారు. కొట్టాలు పర్యటనలో ఆర్‌డిఒ వెంట తహశీల్దారు సుధీర్, ఆర్ఐ పృథ్వీ తదితరులున్నారు.

మాట్లాడుతున్న ఆర్‌డిఒ పావని

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-జలదంకి : తుపాన్ ప్రభావంతో మండలంలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నందున మండలంలోని 17 పంచాయతీల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రయాణ సమయంలో జాగ్రత్తలు వహించాలని, అత్యవసర పరిస్థితుల్లో తప్ప ప్రజలు ఎవ్వరు బయటికి రావద్దని జలదంకి ఎస్ఐ లతీఫున్నిసా తెలిపారు. ముఖ్యంగా వాహనదారులు, రైతులు, ప్రయాణికులు నిర్లక్ష్యంగా వ్యవహరించరాదన్నారు. విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు, ముట్టుకోకుండా, అలాగే చలి తీవ్రత ఎక్కువగా ఉండటంతో చిన్నపిల్లలు, వృద్ధులపై జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ప్రయాణ సమయంలో రోడ్లు, వంతెనలు తెగిపోయిన రాకపోకలకు ఆటంకాలు ఎదురైతే పోలీస్ అధికారులకు తెలపాలని కోరారు. చెరువులు, వాగులు, కుంటలు, నీటితో నిండి ఉప్పొంగి ప్రమాద స్థాయిలో ప్రవహించి నప్పుడు వాటిని దాటే సాహసం చేయరాదన్నారు. పాడుబడ్డ ఇళ్లలో నివసించరాదని, బావుల వద్ద జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. అత్యవసర పరిస్థితులలో ప్రజలు ప్రత్యేక సేవలు అందించేందుకు పోలీస్ సిబ్బంది సిద్ధంగా ఉంటారని తెలిపారు.

మాట్లాడుతున్న ఎస్ఐ లతీఫున్నిసా

హెచ్చరికలతో అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం :

తుపాన్ హెచ్చరికల నేపథ్యంలో నగర పంచాయతీ పరిధిలోని అన్నిశాఖల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. బంగాళాఖాతంలో ఏర్పడ్డ తుపాన్ ప్రభావంతో సోమవారం బుచ్చిరెడ్డిపాలెం పరిసర ప్రాంతాలలో భారీ వర్షాలు కురిశాయి. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఈ పరిస్థితుల్లో జలమయమైన ప్రాంతాలను కమిషనర్ పరిశీలించి ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టారు. ఆయన మాట్లాడుతూ మలదేవి కాలువ పరిసరాలలోని లోతట్టు ప్రాంతాల ప్రజలందరూ అప్రమ త్తంగా ఉండాలన్నారు. తుపాన్ సమయంలో ఎలాంటి ఇబ్బందులకు ఎదురైనా 9505170961, 9966192018, 8500113249 నెంబర్లకు కాల్ చేయాలని తెలియజేస్తున్నామన్నారు.

సమస్యలకు శాశ్వత పరిష్కారం

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : పట్టణంలో ముంపునకు గురైన ప్రాంతాలను కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి సందర్శించారు. పట్టణంలోఎ జగనన్న కాలనీలలో సోమవారం కురిసిన వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయం కావడంతో కమిషనర్ ఆ ప్రాంతాలను సందర్శించారు. భారీగా కురుస్తున్న వర్షాలకు వరద నీరు పోయే విధంగా చర్యలు చేపట్టి పారిశుధ్య పనులు మెరుగు పరచాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. అనంతరం వరద బాధితులను పరామర్శించి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తానని హామీ ఇచ్చారు.

మహిళకు ఆర్థికసాయం

ప్రజాశక్తి-అనంతసాగరం

మండలంలోని పడమటికంభంపాడు ఎస్‌సి కాలనీలో మార్చిలో నీరుకట్టు వద్ద జరిగిన ఆవుల దాడిలో జయలక్ష్మమ్మకు తీవ్ర గాయాలయ్యాయి. ఇటీవల మరికొన్ని ఆరోగ్య సమస్యతో ఇబ్బంది పడుతుండగా హెల్పింగ్ హార్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వ్యవస్థాపకులు రూ.10వేలు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో సభ్యులు బొమ్మిశ్ల మురళి, తదితరులు పాల్గొన్నారు.

ఎంఎల్‌ఎను కలిసిన సబ్ రిజిస్ట్రార్

ప్రజాశక్తి-కావలి :

కావలి సబ్ రిజిస్ట్రార్ సుమలత సోమవారం ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. ప్రజలకు మెరుగైన, అవినీతి రహిత సేవలు అందించాలని ఎంఎల్ఎ కోరారు.

సిసిరోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-జలదంకి

సిసి రోడ్డు నిర్మాణానికి ఎంఎల్ఎ కాకర్ల సురేష్ సోమవారం శంకుస్థాపన చేశారు. ఆ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమాన్ని ఎంఎల్ఎ అట్టహాసంగా ప్రారంభించారు. ఉదయగిరి నియోజకవర్గంలోని జలదంకి మండలం, జలదంకి, జమ్మలపాలెం గ్రామాలలో జడివానను సైతం లెక్కచేయక స్థానిక మండల నాయకులు గ్రామ నాయకులతో కలిసి కార్యక్రమాన్ని నిర్వహించారు. జలదంకిలో రూ.20లక్షలు జమ్మలపాలెం గ్రామంలోని మిక్సిడ్ కాలనీలో 20 లక్షల రూపాయలతో నిర్మించబోతున్న సిసి రోడ్డుకు ఎంఎల్ఎ కాకర్ల సురేష్ శంకుస్థాపన చేశారు. ముందుగా శిలాఫలకాన్ని ఆవిష్కరించి, సిసి రోడ్డు శంకుస్థాపనకు కొబ్బరికాయ కొట్టారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఉపముఖ్యమంత్రి కె.పవన్‌కళ్యాణ్ సారథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి గ్రామసభలు నిర్వహించి గ్రామంలోని ముఖ్యమైన సమస్యలను అర్జీల రూపంలో తెలుసుకోవడం జరిగిందని, వాటి పరిష్కారం కోసం పల్లె పండుగ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ప్రతీరోజు ఒక మండలంలో పల్లె పండుగ కార్యక్రమంలో పాల్గొంటానన్నారు. కార్యక్రమంలో తహశీల్దారు బ్రహ్మయ్య, ఎంపిడిఒ ప్రమీల, మండల కన్వీనర్ మధుమోహన్ రెడ్డి, ఎంపిపి గోచిపాతల వెంకటరమణయ్య, జెడ్‌పిటిసి మేదరమెట్ల శివ లీలమ్మ, ఎల్ ఆర్ అగ్రహారం సర్పంచ్ మంగళ తిరుమల, ఒంటేరు జయచంద్ర రెడ్డి, పూనూరు భాస్కర్ రెడ్డి, కోర్సిపాటి మాధవరెడ్డి, పూనూరు రామకృష్ణారెడ్డి, మునగాల తిరుమలరెడ్డి, గంట అశోక్, సర్పంచ్ బుర్రి శ్రీవేణి, జాజుల కోటేశ్వరరావు నక్కా మాధవరావు, పి.మాలకొండయ్య, కూరపాటి మాలకొండ రెడ్డి, గుర్రం ప్రవీణ్, సింగమనేని మనోజ్ కుమార్, కుట్టుబోయిన మాధవరావు, పొట్లూరు వెంగమ్మ, చలంచర్ల అనురాధ, తదితరులు ఉన్నారు.



శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఎంఎల్ఎ కాకర్ల సురేష్, ఇతరులు

కండక్టర్ గొప్పతనం..

- రూ.లక్ష విలువైన బంగారం అప్పగింత

ప్రజాశక్తి-కావలి : బస్సులో మరిచిపోయిన రూ.లక్ష విలువ చేసే బంగారంను బాధితురాలికి అప్పజెప్పి కండక్టర్ తన నిజాయతీని నిరూపించుకున్నారు. ఆదివారం సాయంత్రం 3.30 గంటలకు అల్లూరు బస్సులో శ్రీహరికోట కుమారి అనే ప్రయాణికురాలు బస్సులో తన క్యాష్‌పర్సును వదలి వెళ్లారు. సదరు బస్సు కండక్టర్ ఎన్.వెంకయ్య గమనించి, వెంటనే ఈ విషయం డిపో మేనేజర్‌కు తెలియబరిచారు. డిఎం ఆదేశాల మేరకు సూపరిండెంటెంట్ (ట్రాఫిక్) ఎ.రామ కృష్ణ పర్సులోని ఆధారాల మేరకు ఆప్రయాణికురాలిని పిలిపించి, బస్సు కండక్టర్ ఎం.వెంకయ్య, ఇతర సిబ్బంది సమక్షంలో పర్సులోని దాదాపు ఒక లక్ష విలువ చేసే బంగారం, మూడువేల ఆరువందల యాభై రూపాయలు నగదు ప్రయాణికురాలు కుమారికి అప్పగించారు. కండక్టర్ వెంకయ్యను డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు అభినందించారు.

IN THE COURT OF THE VII ADDITIONAL DISTRICT JUDGE:: GUDURU
A.S.NO.7/2022

Mohammad Habeebulla, S/o. Nazeer Saheb, Nellore ...**Appellant**

Vs

6. S.V.Ramanaiah, S/o. Late Ramaswamy, Hindu aged about 73 years Retired Bank Manager, R/o. D.No. 15/846, Venkata Ramapuram, James Garden, Nellore Town, SPSR Nellore Dist.,
7. Thirakala Narasimham, S/o. Veera swamy, R/o. D.No.3/331, Gamalla Street, Lakshmipuram, Nellore Town.
8. Duvvuru Gopal Reddy, S/o. Venku Reddy, R/o. D.No. 16/111/114-A, Harinadhapuram, Nellore Dist.,

అప్పీలు నోటీసు

పై తెలిపిన అప్పీలు నందు అప్పీలెంటు మీపై క్రింది కోర్టు అనగా సీనియర్ సివిల్ జడ్జి డిక్రీని In O.S.No. 63/2008 రద్దు చేయమని పై కోర్టులో అప్పీలు మరియు పిటిషన్‌లు దాఖలు చేసియున్నారు. మీ నోటీసు నిమిత్తం ఈ నెల 24.10.2024వ తేది వాయిదా వేసి యున్నది. కావున మీరుగాని మీ తరపు న్యాయవాదిగానీ పై కోర్టుముందు ఉదయం 10:30 ని॥లకు హాజరై మీకు ఆక్షేపణలు ఉన్న యెడల ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనిచో మీకు పరోక్షంగా తీర్మానం చేయుదురని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

ఇట్లు
పి.వి. సాయి కుమార్ రెడ్డి
అప్పీలెంటు న్యాయవాది